జనాభా విద్య ద్వారా పుష్కలమైన అవకాశాలు

: విసి ఆచార్య కె. రాజారెడ్డి

- ఎస్వీయూలో ఘనంగా జనాభా అధ్యయన విభాగం స్వర్ణోత్సవాలు

విశాలాంధ్ర – తిరుపతి: జనాభా విద్యను అభ్యసిం చడం ద్వారా విద్యార్థులకు ద్వారా పుష్కల మైన అవకాశాలు ఉన్నాయని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతి విసి ఆచార్య కె. రాజారెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జనాభా అధ్యయన విభాగం స్వర్ణోత్సవ సంబరాలు సందర్భంగా ఒక్కరోజు జాతీయ సదస్సును ఎస్వీయూ సెనేట్ హాల్లో విసి ప్రొఫెసర్ కె. రాజారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ స్వర్ణోత్సవాలకు ముఖ్యఅతిథి ఆచార్య కె. రాజారెడ్డి మాట్లాడుతూ 1973 సం. లో పాపులేషన్ స్టడీస్ ను నాటి ఉపకులపతి డీజే రెడ్డి ప్రారంభించారని, 50 ఏళ్ల సుదీర్ఘ కాలంలో అనేకమంది ఆచార్యులు, మంచి పరిశోధనలను, ఉత్తమ విద్యార్థులను అందించిన ఘనత పాపులేషన్ స్టడీస్ కి దక్కిందని, పాపులేషన్ స్టడీస్ విభాగ అభివృద్ధికి యూనివర్సిటీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఆచార్య రామచంద్రన్ మాట్లాడుతూ ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి సహకా రంతో మొదట మూడు సంవత్సరాలు ప్రొఫెసర్ సోహన్ లాల్ నద్ద డైరెక్టర్ గా పనిచేశారని తర్వాత యుజిసి ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నేటి వరకు జనాభా అధ్యయన శాస్త్రంలో 940 మంది పట్టభద్రులను, 110 పరిశోధనలను అందించిందని, అంతర్జాతీయ మహిళా దినోత్స వం, ప్రపంచ పర్యావరణ దినం లాంటి కార్యక్రమాలను, గ్రామీణ శిబిరాలను నిర్వహిస్తూ మంచి పురోగతి సాధించిందని కొనియాడారు. పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎమ్మెస్సార్ మూర్తి , ఐ.ఐ.పి.ఎస్ ముంబై డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎస్ జేమ్స్ ,యు.ఎన్.ఎఫ్.పి.ఏ అండ్ పాపులేషన్ రీసెర్చ్ స్పెషలిస్ట్ డాక్టర్ సంజయ్ కుమార్ వెల్లర్లీ ,ప్రొఫెసర్ ఎస్ శివరాజ్ , కె.బాలకృష్ణ మూర్తి ,పాల్గొన్నారు. గోల్డెన్ జూబ్లీ జాతీయ సదస్సులో " పాపులేషన్ ఏజింగ్ ఇన్ ఇండియా: ఛాలెంజర్స్ అండ్ ఆపర్చునిటీస్ "అనే అంశంపై అనేకమంది అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాపులేషన్ స్టడీస్ విభాగాధిపతి డా.టీ. చంద్రశేఖ రయ్య, విశ్రాంత ఆచార్యులు లక్ష్మమ్మ, ఎంఎస్ డబ్ల్యూ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి. సాయి సుజాత, అకాడమిక్ కన్సల్టెన్స్ కే. సునీల్ కుమార్, రీనా, గెస్ట్ ఫ్యాకల్టీ డి. కోదండరామిరెడ్డి, పార్థ సారథి, శివప్ప, రంజిత్ కుమార్, రవిబాబు, ఆర్.బల రాం, పూర్వ విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్, పరిశోధకులు ,పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం



విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయం నందు శనివారం మండల ఎంపీపీ పొలం రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన సర్వ సభ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్ని సంక్షేమ పథకాలు పేదలకు చెప్పారో, వాటికి మించి అమలు చేసి ప్రపంచంలో అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేశారని, అంతకుమించి వాలంటీర్లు పార్టీకి వెన్నుముకని ఆ పథకాలు ప్రజలకు చేరవేసి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టను పెంచిన వారు మీరేనని, మీ కృషి ఫలితంగా రాబోయే రోజుల్లో మీలోనే నాయకులు తయారవుతారని ముఖ్యమంత్రి ఆదేశిస్తే మీలో ఎవరికి ఏ పదవి ఇచ్చినా మేమందరము కష్టపడి మీకోసం పని చేయాలని సూచించారు, కావున ప్రజల్లోకి వెళ్లి అభివృద్ధి చెప్పగలిగిన ఏకైక పార్టీ మనదని మనమందరం కలిసి 2024 ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనం తరం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నన్నుం. ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్ బాబు, ఏఎంసి వైస్ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు ,సర్పంచులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ వార్డులో నీటి వృధా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - వెంకటగిరి : అసలే ఎండలు ఇళ్లలోనుంచి బయటకు రాలేం బయటకు వస్తే భానుడి భగ భగ ల దాటికి శరీరం లోని చమటలు సైతం ఆవిరైపోతున్నాయ ఇవన్నీ ఎందుకు చెప్తున్నాను అంటే! శరీరం లోని చమటలు సైతం ఆవిరైపోయి నీరసించి పోతున్నాం, నీరసాన్ని తగ్గించుకోడానికి నీరు ని అధికం గా తీసుకుంటాం లేదంటే వడదెబ్బకు గురవు తాం.. ప్రస్తుత పరిస్థితులలో నీరు అత్యవసరం అలంటి నీరుని ఎన్నో పద్దతుల ద్వారా కాపాడుకుంటూ వస్తు ప్రజలకు అందిస్తుంటే. కొంతమంది ఎంతో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ నీటిని వృధా చేస్తు న్నారు... నీరు దొరక్క ఎన్నో రాష్ట్రాలు అవస్థలు పడుతుంటే ఇక్కడ మాత్రం నీటిని వృధాగా పోనిస్తున్నారు . కాదండోయ్. తిరుపతి జిల్లా వెంకటగిరి 24 వ వార్డు మున్సిపల్ చైర్మన్ వార్డులోనిమాజీ కౌన్సిలర్ ఇంటి పక్కన వున్న మున్సిపల్ పంపు వాటర్ దుస్థితి ఇది. ఇక్కడ గత కొంతకాలంగా మున్సిపల్ పైప్ లైన్ కు టాప్ లేక నీరు వృధాగా పోతు ఉంటే ప్రతి రోజు వార్డులలో పర్యటిస్తున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడం తో నీరు రోడ్ పైనే వృధాగా పోతున్నాయి . ఇప్పటికే వెంకటగిరి ప్రజలకు నీటిని సరైనసమయం లో అందించలేక పోతున్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గూడూరు పట్టణం గమళ్ళపా లెంలో ఉన్న మెప్మా, మున్సిపాలిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహంలోని నిరాశ్రయలకు శనివారం భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్ యూసీసీ సభ్యులు, రొటేరియన్ డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) మాట్లాడుతూ ప్రతి నెలా క్రమం తప్పకుండా నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు భోజనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ మయూరి శ్యామ్ యాదవ్, రొటేరియన్ వాసుగౌడ్, రాము, బలరామిరెడ్డి, కేర్ టేకర్ రమేష్ పాల్గొన్నారు.

శతజయంతి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా, శత జయంతి వేడుకలలో భాగంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాజమహేంద్రవరం వేమగిరిలో నిర్వహిస్తున్న శత జయంతి ఉత్సవాలు,మహానాడుకార్యక్రమానికి మాజీఎమ్మెల్యే డాక్టర్పాశిం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బిల్లు చెంచురామయ్య, చిల్లకూరు పట్టాభి రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాస రావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, గణపర్తికిషోర్ నాయుడు, ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, మధురెడ్డి, రామచంద్రా రెడ్డి, మల్లికార్జున్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, ఏసుపాక పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సహకారంతో శనివారం చెన్నూరు ఒకటవ హరిజనవాడలో 15 నిరుపేద కుటుంబాలకు 18 రకాల ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్న పొనకా మల్లికార్జున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. గూడూరు పట్టణంలోనే కాకుండా పరిసర ప్రాంతాలలో కూడా అవసరాలను గుర్తించి సేవ చేయడంలో ప్రగతి సేవా సంస్థకు దాతల స్పందన సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు మామడూరు రాధయ్య, రాము, కుమార్ నాయు డు, నాగరాజు, వాకాటి శ్రీనివాసులు, తూపిలి జస్వంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మీడియా ప్రతినిధులకు 513 అక్రిడేషన్ కార్డుల మంజూరు: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు 2023, 2024 రెండు సంవత్సరాల కాల పరిమితితో 513 మందికి అక్రిడేషన్లను మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కె వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం 2 సంవత్సరాల కాలపరిమితితో జిల్లాలోని జర్నలిస్ట్లకు అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు : 38 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్) డిపార్ట్మెంట్ తేది. 30.03.2023 జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా నిబంధనలు మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని నిర్ణయించినట్టు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, పీరియాడికల్, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులలో అన్ని నిబంధనలు పూర్తిచేసిన వారికి మొదటి విడతలో 513 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కాని వారికి జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించిన పిదప తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో జర్నలిస్ట్ బస్ పాస్ ఎలిజిబుల్ అయ్యేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మరియు డిఐపిఆర్ఓ బాలకొండయ్య, కమిటీ సభ్యులు డిప్యూటీ చీఫ్ స్టాఫ్ రిపోర్టర్ సాక్షి రవి రెడ్డి, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ , ది హాన్స్ ఇండియా డా.ప్రదీప్ కుమార్, ఎడిటర్ యువ దర్శిని పత్రిక ముని కృష్ణయ్య, స్టాఫ్ రిపోర్టర్ ఎన్టీవీ కార్తీక్ , స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఆంధ్రజ్యోతి లావణ్య కుమార్, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ కృష్ణారెడ్డి, వైయస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ శివకుమార్, రైల్వే చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్టీసీ ఏఎంటి పద్మావతి, హౌసింగ్ అసిస్టెంట్ మేనేజర్ అవనిజ, డి పి ఆర్ ఓ విజయసింహారెడ్డి, ఏపీఆర్ఓ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఎలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ టాలెంటెక్స్ - 2024 లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఎలెన్ కెరియర్ ఇన్స్టిట్యూట్ వారి టాలెంటెక్స్ - 2024 లోగోని తిరుపతిలోని తమ కార్యాలయంలో ఆ సంస్థ తిరుపతి హెడ్ డా. దెందుకూరి శ్రీ ఫణి శనివారం ఆవిష్కరించారు. ఈ పరీక్ష ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పరీక్ష దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుందని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు 1.25 కోట్ల నగదు, అనేక బహుమతులను అందజేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డా. దెందుకూరి శ్రీ ఫణి మాట్లాడుతూ తమ సంస్థ ఫిబ్రవరి 16, 2020న తిరుపతిలో తమ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ మహేశ్వరీచే ప్రారంభించామన్నారు. కోవిడ్ లాంటి విషమ పరిస్థితులలో కూడా తమ నిష్ణాతులైన అధ్యాపక బృందం ఆన్లైన్ మాధ్యమం ద్వారా అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యాబోధన ద్వారా పలు ప్రవేశ పరీక్షల లో ఉత్తమ ఫలితాలను అందజేశామన్నారు. కోవిడ్ తర్వాత తిరిగి ప్రారంభమైన 2022-23 విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సీ ఫలితాలలో చరిత శ్రీ 588 మార్కులతో, పదవ తరగతి సిబిఎస్సీ ఫలితాలలో మనోజ 484 మార్కులతో, ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో శశిధర్, చైత్ర 464 మార్కులతో, బైపీసీలో త్రిపుర 433 మార్కులతో, ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీలో మహేందర్ రెడ్డి 981 మార్కులతో, బైపీసీలో కార్తీక్ సాయి, శివాని 971 మార్కులతో ఉత్తీర్ణులయ్యారన్నారు. అలాగే జేఈఈ మెయిన్స్ 2023 పరీక్షలో 103 మంది విద్యార్థులకు శిక్షణనివ్వగా 6 మందికి 99శాతం పైన సాధించామన్నారు. 27 మంది విద్యార్థులకు ఎన్ఐటి లో సీట్లు వస్తాయని తమ ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తపరిచారు. అలాగే నీట్ 2023 పరీక్షలో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తపరిచారు.పలు జాతీయ అంతర్జాతీయ ఒలంపియాడ్ పరీక్షలలో తమ విద్యార్థులు 8 గోల్డ్ మెడల్స్, 15 సిల్వర్ మెడల్స్,9 బ్రాంజ్ మెడల్స్ సాధించామన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి: ఎంపిపి

విశాలాంధ్ర - పాకాల : మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చూడాలని ఎంపీపీ లోకనాథం తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లోకనాథం అధ్యక్షతన మండల సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని స్థానిక ప్రజా ప్రతినిధులు ,అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులు గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశం లో చదివి వినిపించారు. వైద్యాధికారి కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 25 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీపీసీ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా కరోనా, హెచ్ఐవి వంటి వ్యాధుల టెస్టులను చేయించుకోవచ్చునన్నారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ మండలంలో రెండు సబ్ స్టేషన్లు నిర్మాణ దశలో ఉన్నాయని, జగనన్న కాలనీలలో విద్యుత్ కు ఆటంకం లేకుండా కొత్త ట్రాన్స్ ఫార్మర్ లుఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నందకిషోర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో శాశ్వత ప్రాతిపదికన తాగునీటి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మండల వ్యవసాయ అధికారిణి పుష్పావతి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కోసం వేరుశనగ విత్తనాలను జూన్ మొదటి వారంలోపు పంపిణీ చేస్తామని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిని శైలజ మాట్లాడుతూ డ్రిప్ పరికరాలు, స్ప్రింక్లర్లు కావలసిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏపీవో కళ్యాణి మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మామిడితోపాటు పొలం గట్లపై కొబ్బరి ,సపోటా వంటి మొక్కలను సైతం నాటుకోవచ్చని కావలసిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి ,ఎంపీడీవో రమేష్ బాబు, సహకార బ్యాంక్ చైర్మన్ మునీశ్వర్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ గూడూర్ వెస్ట్ ఆధ్వర్యంలో రోటరీ దివ్యాంగుల భరోసా

నెల్ క్యాస్ట్ లిమిటెడ్ కంపెనీ వారి దాతృత్వంతో పలసరుకుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో శనివారం రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల రోటరీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ మా సంస్థ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా క్లబ్ ప్రెసిడెంట్ ధనుంజయ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్నామన్నారు. దాతల సహాయ సహకారాలు మరోలేనివన్నారు. ఈ కార్యక్రమానికి నెల్ కాస్ట్ లిమిటెడ్ కంపెనీ దాతగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు.నెల్ క్యాస్ట్ ప్రతినిధి వెంకటేష్ మాట్లాడుతూ మా కంపెనీ. ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, అదే క్రమంలో రోటరీ వెస్ట్ క్లబ్ ధరపున దివ్యాంగులకు పలసరుకుల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ వారికి మా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ ధనుంజయ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టారని, దివ్యాంగుల భరోసా, రోటరీ చేయూత కార్యక్రమాలు డిజైన్ చేసి నిరుపేదలకు, దివ్యాంగులకు నెలకు సరిపడే సరుకులు పంపిణీ చేయడం హర్షదాయకమన్నారు .ఈ కార్యక్రమంలో నెల్ క్యాస్ట్ ఫ్యాక్టరీ ప్రతినిధులు ఎన్ ఎస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రొటేరియన్లు వాసు గౌడ్, సుబ్రహ్మణ్యం, సిద్ధారెడ్డి, శ్రీను, కృష్ణంరాజు, బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ లీగల్ అడ్వైసర్గా జయప్రకాష్ పునర్నియామకం

విశాలాంధ్ర- వెంకటగిరి : ప్రముఖ సీనియర్ న్యాయవాది, వైకాపా పార్టీ నాయకులు పి జయ ప్రకాష్ జెట్టి వెంకటగిరి మునిసిపల్ లీగల్ అడ్వైసర్ గా పునర్నియమింపబడ్డారు. 2020 నుండి 2023 వరకు ఈ పదవిలో కొనసాగారు వీరు పదవీ కాలాన్ని పొడిగిస్తూ 2023 నుండి మూడు సంవత్సరాల వరకు మీ పదవిలో కొనసాగుతారు ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సమన్వయకర్త, స్టేట్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చైర్మన్ సాయి కృష్ణ యాచెంద్ర ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్, యువరాజు సర్వజ్ఞకుమార్ యచెందర కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర- వెంకటగిరి : ఎప్పుడు అరుపులు ఆవేశాలు మధ్య ముగిసే మున్సిపల్ సమావేశం శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం ప్రశాంతంగా ముగిసింది 23 అంశాలతో కూడిన అజెండా ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు సభ్యుల ఆమోదంతో అనుమతి పొందాయి పార్టీ ఆదేశాలు సమన్వయకర్త సూచనలు మేరకే సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

మండలానికి 1095 క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలానికి 1095 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు వచ్చాయని ఏవో శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ విత్తన కాయలు అందిస్తామని కావలసిన రైతులు ఆర్బికే ల లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏవో తెలిపారు.

మహానాడు బహిరంగ సభకు తరలి వెళ్లిన వెంకటగిరి టిడిపి నాయకులు

విశాలాంధ్ర- వెంకటగిరి : తిరుపతి జిల్లా, తెలుగుదేశం పార్టీ వెంకటగిరి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ. కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు... వెంకటగిరి నియోజకవర్గ నుండి కార్లలో రైళ్లలో, బస్సుల్లో వందలాది మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, పార్టీ అభిమానులు శుక్రవారం నాడు రాత్రి రాజమండ్రి కి బయలుదేరి వెళ్లారు. వెంకటగిరి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు. తెలుగుదేశం వెంకటగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్, తిరుపతి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శిలు పులుకొల్లు రాజేశ్వరరావు, అవ్వారు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ విశ్వనాథం, ఎస్సీ నాయకులు మచ్చల వేణు, కాపా శ్రీను, బాబు గజ్జల చెన్నకేశవులు, సత్తల గిరిప్రసాద్, విష్ణు తదితరులు కార్లలో శుక్రవారం రాత్రి బయలుదేరి వెళ్లారు.

తిరుపతి అపోలోలో లివర్ క్లినిక్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి,పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన లివర్ క్లినిక్ సేవలు అందించాలనే ఉద్దేశంతో,ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో అగ్రగామిగా ఉన్న చెన్నై అపోలో ఆసుపత్రి వారు స్థానిక లక్ష్మీపురం సర్కిల్ లోని తిరుపతి బ్రాంచ్ అపోలో ఆసుపత్రిలో నెలవారీ లివర్ క్లినిక్ సేవలను ప్రారంభించారు. ప్రముఖ కాలేయ మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కె. ఎలంకుమారన్,లివర్ డిసీజెస్ అండ్ ట్రాన్స్ప్లాంటేషన్ సెంటర్తో కలిసి తన బృందంతో నెలవారీ లివర్ క్లినిక్ సేవలు అందించనున్నారు. శనివారం తిరుపతి అపోలో ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎలంకుమారన్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్ ప్రత్యేక కాలేయ మార్పిడి సంరక్షణను తిరుపతి,తిరుపతి పరిసర ప్రాంత ప్రజలకు సంప్రదింపుల కోసం విస్తృతమైన ప్రయాణ అవసరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కాలేయ మార్పిడి అనేది ఒక క్లిష్టమైన వైద్య ప్రక్రియ,ఇది చివరి దశ కాలేయ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు కొత్త జీవితాన్ని అందిస్తుంది.అపోలో హాస్పిటల్స్ గ్రూప్ 4000 కంటే ఎక్కువ విజయవంతమైన కాలేయ మార్పిడి చేయడంలో విశిష్టమైన ట్రాక్ రికార్డ్ను కలిగి ఉందన్నారు.ఒక వ్యక్తి యొక్క శ్రేయస్సులో కాలేయ ఆరోగ్యం చాలా ముఖ్యమైనది.కాలేయ వ్యాధి భారతదేశంలో అత్యంత సాధారణ ప్రజారోగ్య సమస్యగా మారింది.ఆల్కహాల్ ప్రేరిత నష్టం,వైరల్ హెపటైటిస్, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధులు వంటి వాటిని ప్రభావితం చేసే వ్యాధులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయన్నారు.చెన్నైలోని అపోలో హాస్పిటల్స్లో కాలేయ మార్పిడి కార్యక్రమం అత్యాధునిక మౌలిక సదుపాయాలు,అత్యాధునిక సాంకేతికత,అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ బృందం ద్వారా ఎంతో సమర్థవంతంగా నిర్వహించబడుతున్నదన్నారు. మా బృందంలో అనుభవజ్ఞులైన లివర్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్లు, హెపా టాలజిస్టులు, అనస్థీషియాల జిస్టులు, నర్సులు, రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాలను అందించడానికి సహకారంతో పనిచేసే సహాయక సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. కాలేయ మార్పిడి రంగంలో ఈ బృందం అత్యంత గుర్తింపు పొందడమే కాక కాలేయం, ప్యాంక్రియాస్కు సంబంధించిన సంక్లిష్ట శస్త్రచికిత్సలు చేయడంలో అనుభవంను సంపాదించుకోవడం జరిగిందన్నారు.తిరుపతిలోని నెలవారీ క్లినిక్ కాలేయ సంబంధిత రుగ్మతల కోసం సంప్రదింపులు,మార్పిడికి ముందు మూల్యాంకనాలు, పోస్ట్ ట్రాన్స్ప్లాంట్ ఫాలో-అప్, కాలేయ ఆరోగ్యంపై సాధారణ మార్గదర్శకత్వం అందిస్తుంది. రోగులకు అపారమైన జ్ఞానం నుండి ప్రయోజనం పొందేందుకు,వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన సలహాలను స్వీకరించడానికి అవకాశం ఉంటుందన్నారు.చెన్నైలోని అపోలో హాస్పిటల్స్లో కాలేయ మార్పిడి సంప్రదింపుల కోసం అపాయింట్మెంట్ షెడ్యూల్ చేయడానికి, తిరుపతిలోని నెలవారీ క్లినిక్లో డాక్టర్ ఎలంకుమరన్ అండ్ టీమ్తో అపాయింట్మెంట్ బుక్ చేసుకోవడానికి లక్ష్మీపురం సర్కిల్ అపోలో ఆసుపత్రిలో సంప్రదించవలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో అపోలో ప్రముఖ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నివాస్ వెంకట చలపతి,లివర్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ వీర,మేనేజర్ అరుణ్, మార్కెటింగ్ మేనేజర్ ప్రసన్నకుమార్, వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ (సామాను శ్రీధర్ రెడ్డి) దాతృత్వం

పండ్లు రమ్మ తల్లి జాతరకు రూ.1,00,000 లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, మానవతావాది, మనసున్న మారాజు ఎస్ ఎస్ ఆర్ (సామాను శ్రీధర్ రెడ్డి) మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. తిరుపతి జిల్లా, నాయుడుపేట మండలం పండ్లూరు గ్రామంలో జరుగుతున్న వండ్లు రమ్మ తల్లి పొంగళ్ళు జాతరకు శనివారం రూ1,00,000 (అక్షరాల ఒక లక్ష రూపాయలు) విరాళం అందజేశారు. ఈ విరాళం వండ్లూరు జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు స్వీకరించారు. దాత సామాను శ్రీధర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా సామాను శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ సేవే తన పరమార్థమన్నారు. తన అమ్మమ్మ గారి స్వగ్రామమైన వండ్లూరు గ్రామంలో ప్రతి యేటా జరిగే పండ్లురమ్మ తల్లి పొంగళ్ళు జాతరకు తనవంతు సాయం చేస్తున్నట్లు ఈ సంద ర్భంగా ఆయన గుర్తుచేశారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి తాను ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. దైవ కార్యక్రమాలకు ఆలయ నిర్మాణాలకు తనవంతు సాయం చేస్తూ భక్తి చాటుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థుల చదువుకు కూడా తనవంతు సాయం చేస్తున్నట్లు సామాను శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎస్ఎస్ఆర్ ను వండ్లు రమ్మ తల్లి కమిటీ సభ్యులు సన్మానించి ఆశీర్వచనం ఇప్పించారు. పండ్లు రమ్మ తల్లి ఆశీస్సులతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు.

ప్రపంచ ఎమర్జెన్సీ మెడిసిన్ డే

విశాలాంధ్ర - తిరుపతి: ప్రపంచ ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా, ప్రజలకు ప్రాథమిక చికిత్స అందించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో సత్వరమే స్పందించేందుకు కళ్యాణి డ్యామ్, పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో ఉన్న పోలీస్ క్యాడెట్లకు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ సిబ్బంది సీపీఆర్ శిక్షణను నిర్వహించారు. సిపిఆర్ అనేది కార్డియాక్ అరెస్ట్తో బాధపడుతున్న వ్యక్తి యొక్క జీవితాన్ని రక్షించడంలో సహాయపడే ఒక లైఫ్సేవింగ్ టెక్నిక్. పునరుజ్జీవన టెక్నిక్ని అమలు చేయడం ద్వారా వృత్తిపరమైన సహాయం వచ్చే వరకు గుండెపోటు బాధితుడిని సజీవంగా ఉంచవచ్చు. ఎమర్జెన్సీ స్పెషాలిటీ డాక్టర్లు డాక్టర్ స్వరూప్, డాక్టర్ షరీఫ్, మరియు డాక్టర్ హరీష్ అండ్ ఎమర్జెన్సీ నర్సింగ్టీమ్పోలీస్ ట్రైనింగ్ అకాడమీలోని క్యాడెట్లు మరియు సిబ్బందికి శిక్షణను అందించారు.

జగనన్న శాశ్వత భూహక్కు పథకం

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి పురపాలక కార్యాలయం నందు జగనన్న శాశ్వత భూహ క్కు పథకం కింద పట్టణంలో భూ రీ సర్వే ప్రారంభించడం జరిగింది, దీన్ని డ్రోన్ తో నిర్వహి స్తున్నట్టు వెంకటగిరి మున్సి పల్ చైర్ పర్సన్ శ్రీమతి నక్కా భానుప్రియ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా వైస్చైర్మన్ బాలయ్య వైస్చైర్మన్ ఉమామహేశ్వరి కౌన్సిలర్లు, మున్సివల్ సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో గొడ్డళ్లతో పట్టుబడ్డ నలుగురు

విశాలాంధ్ర- తిరుపతి: భాకరాపేట కల్యాణీ డ్యాం మార్గంలో అడవిలోకి చొర బడే యత్నం చేసిన నలుగురు అనుమానితులను టాస్క్ ఫోర్సు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబుల ఆదేశాలతో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ బృందం శుక్రవారం రాత్రి నుంచి భాకరాపేట వైపు ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. శనివారం ఉదయం 5గంటల ప్రాంతంలో శ్రీవారిమెట్టు మార్గం చేరుకునే సరికి ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని చుట్టుముట్టి తనిఖీ చేయగా, వారి వద్ద పిడిలేని ఇనుప గొడ్డలి, చుట్టబడిన రంపము, కొడవలి, పిడిలేని బారిస, ఆకురాయి ఉన్నాయి. వీరు అడవిలోకి ఎర్రచందనం దుంగలు కొట్టడానికి వెళుతున్నట్లు ధృవీకరించుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని తమిళనాడు కల్లకురిచ్చి జిల్లా మేల్ వెల్లిమలైకు చెందిన ఆండి సైదయ్యన్ (41), ఆండి వల్లి (51), పళని స్వామి (40), తిరుపతి జిల్లా చంద్రగిరి పాతపేటకు చెందిన వడమాలై జమని ఎలియాస్ జెమిని గణేష్ (46)లుగా గుర్తించారు. ఒక బజాజ్ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి, ఎస్ఐ మోహన్ నాయక్ దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

వాలంటీర్ల సేవ మర్చిపోలేం

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : వాలంటీర్ల సేవ మర్చిపోలేని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు ఆయన శనివారం నాడు వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో వాలంటీర్లు ప్రజలకు సేవ చేసిన తీరు పక్క రాష్ట్రాల్లో కూడా మన వైపు చూసే విధంగా చేశాయని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం తరపున అందిస్తున్న పథకాలు ముఖ్యంగా అవ్వ తాతలకు ఇస్తున్న పెన్షన్లు ప్రతి నెల ఒకటో తారీఖున సూర్యుడు ఉదయించక ముందే అవ్వ తాతల చేతుల్లో డబ్బు పెడుతుండడంతో వారి కళ్ళల్లో ఆనందం అంతా అంతా కాదని ఇదే వాలం టరీ వ్యవస్థకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని అదేవిధంగా అవ్వ తాతల ఆశీస్సులు అక్క చెల్లెలు సహకారంతో రాబోయే ఎన్నికల్లో కూడా జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత నాయకులు గుణ రెడ్డి హరిబాబు పూర్ణ చంద్ర రెడ్డి ఏకాంబరం ఎంపీడీవో శ్రీదేవి తాసిల్దార్ ఇన్బునాధన్ తదితరులు పాల్గొన్నారు

ప్రాజెక్టు భూబాధిత రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తా

- ఏరియల్ పరిశీలన చేసిన రామచంద్ర యాదవ్!

విశాలాంధ్ర- పుంగనూరు: చిత్తూరు జిల్లా సోమల మండలం ఆవులపల్లి, పుంగనూరు మండ లం నేతిగుట్లపల్లి, అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు ప్రాజెక్టులను శనివారం ఉదయం రాష్ట్ర యువ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ బోడే రామచంద్ర యాదవ్ గారు హెలికాప్టర్ ద్వారా ఏరియల్ పరిశీలన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణాలకుసంబంధించి ముంపు గ్రామాల ప్రజలు, నిర్వాసిత రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాలు, ముంపు ప్రాంతాల్లో రైతులు కోల్పోయిన వ్యవసాయ పంటలు, వృక్షాలు, దెబ్బతిన్న పర్యావరణం, ముంపు గ్రామాలను పరిశీలించడం జరిగిందన్నారు ఇప్పటికైనా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించి ప్రాజెక్టుల ముంపు నిర్వాసిత రైతులుకు వెంటనే నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలినీ డిమాండ్ చేశారు ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా నష్టపోయిన రైతుల, సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు రోడ్డు మార్గాన ప్రాజెక్టుల పరిశీలనకు వెళితే వైయస్సార్ పార్టీ ప్రభుత్వ పెద్దలు పోలీసుల ద్వారా అడ్డుకోవడం జరుగుతున్నదని అందువలన హెలికాప్టర్ ద్వారా ప్రాజెక్టులన్ని తిరిగి పరిశీలించడం జరిగిందన్నారు ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తప్పు బాట్టినప్పటికీ ప్రభుత్వానికి ఏ మాత్రం సిగ్గు లేదన్నారు రైతులు పక్షాన నా సొంత నిధులతో ఏరియల్ సర్వే జీర్ణించుకోలేని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి ద్వారా మాపై కేసులు పెట్టడం జరుగుతుందని తెలిసినప్పటికీ రైతుల కోసం హెలికాప్టర్ లో ప్రాజెక్టులను ఏరియల్ పరిశీలన చేయడం జరిగిందన్నారు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పెద్దలు చేసే తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపడంతో పాటు ప్రజల పక్షాన రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటానని తెలియజేయడం జరిగింది .

వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని బోడేవారి పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రం నుండి వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా సకాలంలో రైతులకు విత్తనాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు మా ప్రభుత్వం రైతు పక్షాన పనిచేస్తున్నందువలన ఆ గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సబ్సిడీపై విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు రైతులందరూ వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు తమ పట్టాదారు పాసుపుస్తకం తీసుకుని వెళ్లి రైతు భరోసా కేంద్రాల్లో తమ పేరును రిజిస్టర్ చేసుకొని విత్తనాలు పొంది సద్వినియోగం చేసుకోగలరని కోరారు ఆ భగవంతుని ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి వేరుశనగ పంట బాగా పండి రైతులందరికీ లాభాలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జయరాం రెడ్డి అమర్నాథ్ రెడ్డి రామకృష్ణారెడ్డి రమణ స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

నేతి గుంట పల్లె ప్రాజెక్టు ఎదుట రైతులు ధర్నా

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని నేతి గుంట పల్లె గ్రామ సమీపన రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్ట్ వలన భూమి కోల్పోయిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం నుండి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున టిడిపి నాయకులతో కలిసి ప్రాజెక్టు ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సంవత్సరానికి రెండు మూడు పంటలు పండే భూములను ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన కోల్పోవడం జరిగిందన్నారు దాదాపు ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి అవుతున్న ఎన్నిమార్లు ఆఫీసులు చుట్టూ అధికారుల చుట్టూ అలాగే కాంట్రాక్ట్ పనులు చేస్తున్న పి ఎల్ ఆర్ సంస్థ చుట్టూ తిరిగిన పరిహారం ఇవ్వలేదన్నారు సాక్షాత్తు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లిన న్యాయం చేస్తానని తెలిపి ఇంతవరకు చేయలేదన్నారు మా పక్షాన పోరాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులను దృష్టిలో ఉంచుకొని వైసీపీ శ్రేణులు నారా చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మ తగలబెట్టడం చాలా బాధాకరమన్నారు మా సమస్యలను నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని తద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు మా రైతుల తరఫున పోరాటం చేయడం నేరంగా వైసీపీ శ్రేణులు అభివర్ణించడం హాస్య స్పందనంగా ఉందన్నారు మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి మహానాడు వేదికగా మా సమస్యను మాట్లాడాలని టిడిపి నేతలకు తెలియజేస్తున్నా మన్నారు ప్రాజెక్టుల నిర్మాణం అక్రమమని న్యాయస్థానాలు తేల్చి జరిమానా విధించడం జరిగిందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు రైతుల సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి భూ బాధితులందరికీ పరిహారం చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిమోహన్ వెంకట రమణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విలువలతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యం

- పి.తులసి నాదం నాయుడు

విశాలాంధ్ర - పలమనేరు : చిన్నతనం నుంచే విలువలు నేర్చుకుని ఆచరించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాదం నాయు డు అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో సొంత కళా మందిరంలో ఈనెల 1వ తేదీ నుంచి జరిగిన ఉచిత వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలకు అన్ని రకాల కలలను పరిచయం చేయాలని తద్వారా వారు ఉల్లాసంగా చదువు పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు. నీతి కథలు నీతి పద్యాలు సూక్తులుసంభాషణలు ద్వారా ఎటువంటి పిల్లలైనా మార్పు తీసుకురావచ్చును అన్నారు. మాతృభాషలోని పుస్తకాలు చదవడం ద్వారా విషయ అవగాహన పెరుగుతుందన్నారు. పిల్లలు తాము నేర్చుకున్న కథలు పద్యాలు పాటలను పాడి వినిపించారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ... ఈ తరగతుల వల్ల మా పిల్లల్లో నూతన ఉత్తేజం కలిగిందని అందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పాల్గొన్న పిల్లలందరికీ ప్రశంస పత్రాలు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థకార్యదర్శి పుష్ప, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, శివ శంకర్ రెడ్డి, సుదర్శనాచారి, గురుమూర్తి, శ్రీపురం సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పొన్నిఅమ్మ తిరునాళ్లు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని బొమ్మవారిపల్లి లో వెలసిన శ్రీ పొన్ని అమ్మ వారి ఆలయంలో ఎంతో వైభవంగా అమ్మవారి తిరునాళ్లు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారిని పుష్ప పల్లకిలో ఊరేగించారు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి అభిషేకాలు చేశారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇతర రాష్ట్రాల్లో స్థిరవడ్డ ఎంతోమంది చుట్టుపక్కల గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర -చిత్తూరు: కారు ఢీకొనడంతో చిత్తూరు నగర పలక సంస్థకు చెందిన ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు నగర శివారు లోని వరిగపల్లే వద్ద రహదారి పక్కన పారిశుద్ధ పనులు చేస్తుండగా అటుగా వెళుతున్న కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు యాధమరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల పై అక్రమ కేసులు అప్రజాస్వామికం

: సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి ప్రభుత్వానికి చేరవేసే జర్నలిస్టుల ను భయపెట్టి పబ్బం గడుపుకొవాలనే దురుద్దేశ్యం తో పాత్రికేయులు పై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామికం అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చిన్నం పెంచలయ్య అన్నారు. శనివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. డిప్యూటీ సిఎం నారాయణ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గం లో నిత్యం ఏదోఒక అరాచకాలు జరుగుతున్నాయన్నారు.వీటన్నిటి మీద ప్రశ్నించిన ప్రజాస్వామ్య వాదుల పైన,వార్తల రూపం లో ప్రభుత్వానికి తెలిపే జర్నలిస్టుల పైన అధికారం ఉపయోగించి అక్రమంగా పోలీసుల ద్వారా కేసులు బనాయించడం చూస్తే ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నర్థకంగా మారింద న్నారు.డిప్యూటీ సిఎం నారాయణ స్వామి కనుసన్నలలోనే ఎస్సై లోకేష్ పని చేస్తున్నారని అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసి వృత్తి ధర్మాన్ని పాటించాల్సిన ఎస్సై లోకేష్ విధినిర్వహణ లో పారదర్శ కంగా చెయ్యలేకపోవడం అత్యంత దారుణం అన్నారు.ఆ క్రమంలోనే వెదురుకుప్పం లో నలుగురు జర్నలిస్టుల పై నకిలీ పిర్యాదు తో కేసులు బనాయించారని అన్నారు.శుక్రవారం చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి కూడా ఈ విషయంపై స్పందించి విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు.ఎస్సై లోకేష్ పై శాఖాపరమైన చర్యలలో భాగంగా సస్పెండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.ఉపముఖ్యమంత్రి తరహా లో ఉండి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడకుండా రాజరిక వ్యవస్థగా సొంత ప్రయోజనాల కోసం మార్చేస్తే ప్రజలు ఊరుకోరని అన్నారు.ప్రజాస్వా మ్య పద్ధతుల్లో పాలన సాగించాలని హితవు పలికారు.రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సమాయత్తం అవుతున్నారని తగినరీతిలో బుద్ధి చెబుతారని అన్నారు.పోలీసులు చేస్తున్న అరాచకాలను ఆపకపోతే జరిగే పరిణామాలకు పోలీస్ వ్యవస్థే బాధ్యత వహించాల్సివుంటుందని హెచ్చరిస్తున్నామని అన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఈవో

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఆలయంలో ప్రస్తు తం ఉన్న ఐనామహల్, యాగశాలల స్థానంలో రాతి మండపం నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఆలయంలో ఉన్న ఎలక్ట్రికల్ కంట్రోల్ రూమ్ ను ఆలయం బయటకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ఎస్వీ డీసీఎల్ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. ఆలయంలో ఉన్న రేకుల షెడ్డు స్థానంలో వెలుతురు బాగా వచ్చేలా ఆధునిక షెడ్డు ఏర్పాటు చేయాలన్నారు. శుక్రవారపు తోటలో ఆధునీకరణ పనులు చేపట్టి నెయ్యి ట్యాంకు, పిండి మిల్లు, ఎలక్ట్రికల్ జనరేటర్, ఒకవైపు ఉండేలా అవసరమైన ప్రహరీ గోడను నిర్మించాలని సూచించారు. శుక్రవారపు తోటలో ఉన్న పురాతన బావి మరమత్తు పనులు వేగవంతం చేయాల న్నారు. ఇక్కడ ఉన్న మరుగుదొడ్లు, విద్యుత్ వైర్లను వెలుపలకు మార్చాలని ఆదేశించారు. శుక్రవారపు తోటలోని కోనేటి మండపానికి మరమ్మత్తులు చేసి అమ్మవారి ఊంజల సేవ నిర్వహించాలని ఈవో ఆదేశించారు. యాత్రికులు వేచి ఉండేందుకు పాత డిప్యూటీ ఈవో కార్యాలయ భవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి సాధ్యా సాధ్యాలను పరిశీలించి, సమగ్ర నివేదికను రూపొందించాలని చెప్పారు . ఆ తరువాత దీనిపై సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు ఈవో ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, పోటు, ఎలక్ట్రికల్ కంట్రోల్ రూమ్, శుక్రవారం తోటలోని నెయ్యి ట్యాంక్, ఫ్లోర్ మిల్, గ్యాస్ నిల్వ గది, హాట్ వాటర్ ప్లాంట్, నాలుగు మాడ వీధులు, తోలప్ప గార్డెన్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈవో వెంట జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఎ సీఏఓ బాలాజీ, సిఈ నాగేశ్వరరావు, ఎస్ ఈ లు శ్రీ సత్యనారాయణ , (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, టీటీడీ సాంకేతిక సలహాదారు రామచంద్రా రెడ్డి, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఈఈ మనోహర్, ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

విద్యతోనే బాలికలకు బంగారు భవిష్యత్తు సాధ్యం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: విద్యతోనే బాలికలకు బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. పులిచెర్ల మండలం మంగళం పేట అంగన్వాడీ కేంద్రంలో శనివారం బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికల తల్లులకు విద్య ,ఆహారం ,ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బడిఈడు బాలికలు బడిలోనే ఉండాలని అన్నారు. బాల్యవివాహాలు నేరమని బాలికలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు .విద్యతో బాలికలకు మంచి భవిష్యత్తు ఉన్నదని అన్నారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిరీష, సచివాలయ మహిళా పోలీస్ నాగ ప్రియ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాలంటీర్లకు వందనం కార్యక్రమం

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ వాలంటీర్ల వ్యవస్థ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి వివరాలను సేకరించి అర్హులైన వారందరికీ అందేంతవరకు శ్రమించి అర్హులకు న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తున్న వాలంటీర్ల కు సంబంధించి శని వారం చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 223 మంది వాలంటీర్లకు సేవా మిత్ర ఐదుగురికి సేవా రత్నా ఒకరికి సేవా వజ్ర పురస్కారాలను ఎంఎల్సీ భరత్ చేతుల మీదుగా అందించి వారి కృషిని అభినందించారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం జెడ్పీటీసీ నితిన్ మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి వైస్ సర్పంచ్ ఏజాజ్ మండల అభివృద్ధి అధికారి. తహసీల్దార్ మురళి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతున్నదని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ చిచ్చులి వారి పల్లెలో శనివారం ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఆ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్ బాబు ,సురేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ మీనాక్షి , సచివాలయ మహిళా పోలీస్ గీతా వాణి ,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు బయలుదేరిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : రాజమహేంద్రవరంలో జరుగుతున్న టిడిపి మహానాడుకు శనివారం నాడు గంగాధర నెల్లూరు మండలాధ్యక్షుడు స్వామిదాస్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు మహానాడుకు బయలుదేరుతున్న బస్సుకు చిత్తూర్ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వెంకటేష్ చిత్తూర్ ఎస్సీ సెల్ కార్యదర్శి దేవ సుందరం జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడం ఖాయమని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం తథ్యమని దీన్ని ఎవరు ఆపలేరు అని వారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న మోడీ ప్రభుత్వం

విశాలాంధ్ర - కార్వేటినగరం : తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని మోడీ ప్రభుత్వం పేదలకు కేంద్ర ప్రభుత్వం కొన్ని లక్షల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం కార్వేటినగరం మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులు పాటు మే 30 నుండి జూన్ 30వ తేదీ వరకు ప్రజల వద్దకు వివిధ విషయాలను వారికి అర్థం అయ్యే విధంగా తీసుకెళ్లడం ప్రధాన ఉద్దేశంతో ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా రాబోవు 20 24 సాధారణ ఎన్నికలలో బిజెపి ఆంధ్రప్రదేశ్ నందు అత్యంత ప్రజాదరణ పొందిన పార్టీగా అవతరించే పోతున్నదని తెలియజేశారు. కె శాంతన వర్మ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పేరయ్య గారి పల్లి సచివాలయంలో వాలంటీర్లకు సన్మానం

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం, పేరయ్య గారి పల్లె సచివాలయ పరిధిలోని వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం శనివారం ఇన్చార్జి ఈవో కుసుమకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐరాల మండల వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ కన్వీనర్ ధనుంజయ, ఐరాల మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుల్లెట్ రాము పాల్గొన్నారు. సచివాలయ వాలంటీర్లకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. తర్వాత మండల వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ కన్వీనర్ ధనంజయ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందిం చడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అలాగే పింఛన్లు సూర్యుడు ఉదయించక ముందే గడపగడపకు వెళ్లి అందిస్తున్నారని వాలంటీర్లు ను కొనియాడారు. మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్య దర్శి బుల్లెట్ రాము మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు మా చేతుల మీద పురస్కా రాలు అందించడం మాకు ఆనందంగా ఉందని తెలియజేశారు. వాలంటీర్లు బాగా కష్టపడి పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూల ప్రసాద్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడం సమంజసంకాదు

-ఏం గోవర్ధన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రజాస్వామ్యం లో ప్రజాసమస్యల పట్ల మొట్టమొదట స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారమార్గం చూపేది జర్నలిస్టులు మాత్రమే అని మారుసాని గోవర్ధన్ రెడ్డిఅన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో ఆరోపణలు ప్రత్యారోపణలు ప్రతీ ఒక్కరికి ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు. అలాంటి హక్కులకు భంగం కలిగించే విధంగా విలేకరులపై కేసులు బనాయించడం సరికాదన్నారు .ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి పత్రికా ప్రతినిధులు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు ప్రతీ 5 సం. లకు ఒకసారి మారుతుంటాయని ప్రజా ప్రతినిధులు గ్రహించాలని గోవర్ధన్ రెడ్డిహితవు పలికారు. విలేకరులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ఆయన కోరారు. తక్షణమే విలేకరులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు.

సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ చైర్మన్ యం.వెంకటేషన్ రాక

విశాలాంధ్ర -చిత్తూరు: ఈ నెల 29 న సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేషన్ ఒక్క రోజు జిల్లాలో పర్యటించ నున్నారని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టరు రాజ్యాలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న మధ్యాహ్నం 12 గంటలకు చిత్తూరు పట్టణంలో సఫాయి కర్మచారి కాలనీ పరిశీలించి, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు, జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్ పి లతో కలసి మునిసిపల్ కమిషనర్ మరియు వివిధ శాఖల అధికారులు, డి వి య సి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహి స్తారు.ఆ తర్వాత సాయంత్రం 5 గంటలకు చీఫ్ టెర్మినల్ మేనేజర్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, యూనియన్ లీడర్స్, అసోసియేషన్స్ సభ్యులు, ఔట్ సోర్స్ ఉద్యోగస్తులు, కాంట్రాక్టర్స్ సాఫాయి కర్మచారి వారిని కలుసుకోవడం జరుగుతుందని,అనంతరం సాయంత్రం 6 గంటలకు చిత్తూరు నుండి బయలుదేరి తమిళనాడు కు వెళ్ళతారని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రకలకు వారధిలా ఉంటూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు 'కృషి చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె. వైఎస్సార్సీపీ నాయకురాలు కె.కృపాలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలో "వలంటీర్లకు వందన కార్యక్రమాన్ని ఎంపీపీ లతబాలాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ, పథకాలకు అర్హుల ఎంపిక, ధృవీకరణ పత్రాల మంజూరు తదితర పనుల్లో ప్రజలకు సాయం చేస్తూ. వలంటీర్లు ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. గతంలో పింఛన్లు ఎప్పుడిస్తారో తెలియక వృద్ధులు అవస్థలు పడేవారని నేడు వలంటీర్లు ప్రతి నెల ఒకటో తేదీ తెల్లవారక ముందే పింఛన్ల సొమ్ము అందజేస్తుండడంతో లబ్ధిదారులు, ఆనందంగా ఉన్నారని గుర్తు చేశారు. వలంటీర్ల సేవలతోనే రానున్న ఎన్నికల్లో 175 స్థానాలకు 175 స్థానాలు విజయం సాధ్యమని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీపీల కన్నా వలంటీర్లకే క్షేత్రస్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. అనంతరం ఎంపీపీ లత మాట్లాడుతూ వలంటీర్లు ఉత్తమ సేవలు అందించి పార్టీకి విజయ సారధులుగా నిలవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లపై ములకు అవగాహన కల్పించి వైఎస్సార్సీపీ విజయసారధులుగా నిలవాలని తెలిపారు. అనంతరం వలంటీరు సేవా సేవా వజ్ర సేవా మిత్ర ఉవార్డులతో కాలువలు: కప్పి సమెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముందుగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ. వైస్ఎంపీపీ మణెమ్మ, మండల కోఆప్షన్ మెంబర్ మణిమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, ఎఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, పురంధర్, ఎంపీడీవో మోహన సర్పంచ్లు. ఎంపీటీసీలు, వలంటీర్లు పలువురు పాల్గొన్నారు. మురళీ, పలువురు పురష్కారాలు అందుకున్న వలంటీర్లతో మంత్రి కుమార్తె కృపాలక్ష్మి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు ఆర్పిస్తున్న కృపాలక్ష్మి.

మహర్షి వాల్మీకి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం-2023

విశాలాంధ్ర - పలమనేరు : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన 10 వ తరగతి ఇంటర్మీడియట్ వాల్మీకి విద్యార్థిని విద్యార్థులకు వాల్మీకి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం మే నెల 28 వ తారీఖున ఆదివారం పలమనేరు పట్టణంలోని శ్రీవాణి బాలికల కళాశాల, గుండుభావి ఎదురుగా మదనపల్లి రోడ్ నందు నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం మహేష్ కుమార్ (సూపరింటెంట్ ఆఫ్ పోలీస్)ఎస్.పి కమాండెంట్, హెూం గార్డ్స్ ,రాయలసీమ జోన్ లయన్ డా.పి. శివ హాజరవుతున్నారు. వాల్మీకి బంధువులు అందరూ హాజరై విజయవంతం చేయాలని పలమనేరు లోని వాల్మీకి సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వాల్మీకి సంఘ నాయకులు ఎల్. భాస్కర్,డి వెంకటేశు, గురుమూర్తి, శంకర్, రామ మోహన్, శ్రీనివాసులు,బేలుపల్లి మణి, బాలు సోమనాథ్, రామచంద్ర నాయుడు, చిన్నూరు శ్రీని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

వడ్లు నూర్పే యంత్రం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరం సంతపేట లిల్లీ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ లో సెక్యూరిటీ విధులు ముగించుకుని సంతపేట లోని తన నివాసానికి వెళ్తున్న ఉద్యోగి ఢీకొన్న వడ్లు నూర్పే యంత్రం. వాహనాన్ని విడిచి పారిపోయిన డ్రైవర్ సంఘటన స్థలం నుండి వెళ్లిపోయిన డ్రైవర్ నాలుగు మీటర్ల దూరంలో పడి ఉన్న మృతుడి తల మృతుడు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వాచ్మెన్ మురుగన్ గుర్తింపు ప్రమాదానికి కారణంగా పరిగణిస్తున్న వరి నూర్పిడి యంత్రం మృతుడు మురుగన్ ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగింది ఘటన స్థలంలో స్థానికులను విచారిస్తున్న పోలీసులు విచారణ చేపడుతున్నారు

రేపు గుండుగల్లులో ల గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర - గంగవరం:మండలంలోని గుండుగల్లు గ్రామంలో రేపు మంగళవారం, బుధవారం గడప గడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుండుగల్లు సర్పంచ్ వెంకటరమణ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే వెంకటేగౌడ దృష్టికి తెచ్చి పరిష్కారం చేసుకోవాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు టి.సురేష్ తండ్రి టి.రఘునాథన్ రాంనగర్ కాలనీ, చిత్తూరు వారి సూచనలు మేరకు తెలియజేయడమేమనగా నా కక్షిదారుల యొక్క దస్తావేజు నెంబర్లు 1744/2004 తేది: 01.04.2004 దారబోయినదని సదరు పత్రం విషయమై సంబంధిత చిత్తూరు 2టౌన్ పోలీస్‌స్టేషన్ నందు తేది: 14.08.2019న ఫిర్యాదు చేయగా వారు నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ కూడా జారీ చేసియున్నారు. సదరు పత్రము ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు 7 రోజులలోపు తెలియజేయగలరు.

SCHEDULE: Chittoor District, Chittoor sub district and Mandal, Municipality and town, Ramnagar Colony , Municipal d.No. 28-56 Segment -II RCC House bounded East: road, West: Vacant site North: 28-55 of Devibala south: D.No.28-57 of Janakamma. Inbetween this East to West: 40 ft North to south: 15ft admeasuring 66.66 sq.yds of RCC House.

మావిళ్ళ హరీష్, అడ్వకేట్,
తిరుపతి, సెల్: 9949995779

రాష్ట్రంలో శాటిలైట్ ల్యాబొరేటరీని ప్రారంభించిన లుపిన్ డయాగ్నోస్టిక్స్

విశాలాంధ్ర - తిరుపతి: అంతర్జాతీయంగా ఫార్మా అగ్రగామి లుపిన్ లిమిటెడ్ (లుపిన్) ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమ శాటిలైట్ ల్యాబొరేటరీని ప్రారం భించినట్లు లుపిన్ డయాగ్నోస్టిక్స్ సిఈఓ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం అయన విలేకర్లతో దేశవ్యాప్తంగా డయాగ్నోస్టిక్స్ నెట్‌వర్క్‌ను పెంచడం లక్ష్యంగా లుపిన్ డయాగ్నోస్టిక్స్ చేస్తున్న విస్తరణలో ఇది ఒక భాగం అన్నారు. దేశంలో 27 లేబరేటరీ, 410కి పైగా సేకరణ కేం ద్రాలతో కూడిన లుపిన్ డయాగ్నోస్టిక్స్ నెట్‌వర్క్‌ను విస్తృతం చేస్తుందన్నారు. ఈ కొత్త ల్యాబొరేటరీ అత్యాధునిక రోగనిర్ధారణ సాంకేతికతను కలిగి, అత్యున్నత అర్హతలు కలిగిన వైద్య నిపుణుల బృందంతో కూడిన సిబ్బందిని కలిగి ఉందన్నారు. సాధారణ, ప్రత్యేక పరీక్షలతో పాటు, విస్తృతమైన రోగని ర్ధారణ సేవలను అందిస్తుంది. వీటిలో క్లినికల్ పాథాలజీ, మైక్రోబయాలజీ, హెమటాలజీ, బయోకెమిస్ట్రీ, సెరాలజీ మరియు ఇమ్యునాలజీ ఉన్నాయి అని తెలిపారు. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంజిఎం హాస్పిటల్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స

విజయవంతంగా ప్లీహము గడ్డ తొలగింపు
హాస్పిటల్‌కు కృతజ్ఞతలు తెలిపిన రోగి బంధువులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలోని ఎంజిఎం హాస్పిటల్ నందు అరుదైన వ్యాధికి శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసి ప్లీహము గడ్డ తొలగించినట్లు ఎంజిఎం హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. కేవీబీ పురం మండలం పవనవారికండ్రిగ కు చెందిన 60 సంవత్సరముల వ్యక్తి గతంలో టిబి వ్యాధితో బాధపడి మందులు వాడుతూ 6 నెలలుగా కడుపులో (మాషివ్ ప్లినో మెగావే) ప్లీహము సంబంధించిన గడ్డ తో బాధపడుతున్నాడు. ఈ మేరకు బాధితుడు శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్స్ నందు డాక్టర్స్ ని సంప్రదించగా హాస్పిటల్ నందు జనరల్ లాపరోస్కోపిక్, లేజర్ సర్జన్ డాక్టర్ చావలి శివ కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో వలు వైద్య పరీక్షలు చేసి రక్తం తక్కువగా వున్నను కొత్తగా రక్తం ఎక్కించి ఆపరేషన్ కి సంబంధించిన 3 రకాల వాక్సిన్ లు వేసి అపరేషన్ కి సిద్ధపరిచారు. ఆపరేషన్ థియేటర్ నందు డాక్టర్ వివేక్ చైతన్య పర్యవేక్షణలో అనస్తిషియా డాక్టర్ లాస్య, డాక్టర్ చావలి శివ కిషోర్ దాదాపు 2 గంటలు శ్రమించి 25లి 15లి10 సెంటిమీటర్ సైజు గల 2 కేజీ బరువు గల ప్లీహము ను కడుపు నుండి తొలగించడం జరిగింది. దాదాపు 5 రోజులు ఐసియు నందు ఉంచి పేషెంటు ను పూర్తి ఆరోగ్యవంతునిగా డిశ్చార్జ్ చేయడం జరిగింది. పేషంట్ వారి బంధువులు మాట్లాడుతూ ఎంజిఎం హాస్పిటల్‌కి ఎంతో రుణపడి ఉంటామని తెలిపారు. హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి చుట్టు ప్రక్క గ్రామాల ఆరోగ్య శ్రేయస్సు కోరి మేము స్థాపించిన ఎంజిఎం హాస్పిటల్ నందు ఆరోగ్య శ్రీ ద్వారా 24 గంటలు అన్ని రకాల వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు పూర్తిగా ఉచితంగా చేస్తారని తెలిపారు. ఎంతో శ్రమించిఆపరేషన్‌నువిజయవంతం చేసిన వైద్య సిబ్బందిని అభినందించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంకు 50 అడుగుల రోడ్డు

భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్డు నిర్మాణం
నిర్మాణ పనులను పరిశీలించిన ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం విచ్చేసి భక్తులకు ట్రాఫిక్ అంతరం లేకుండా చేపట్టనున్న 50 అడుగుల రోడ్డు నిర్మాణ పనులను శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానకు నిత్యం లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్న సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దిగువ సన్నిధి వీధి వద్ద 50 అడుగుల రోడ్డుని నిర్మాణం కోసం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బందితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ అక్రమంగా ముందుకొచ్చిన షాపుని ఇంజనీరింగ్ శాఖ అధికారులు కొలతలు వేసి మార్కింగ్ ఏర్పాటు చేశారు. పాలకమండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కు అనునిత్యం దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారు. వీరికి సౌకర్యం కోసం దేవస్థానం దిగు సన్నిధి వద్ద 50 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం ప్రారంభం చేస్తున్నారని తెలియజేశారు. ఇక్కడ దుకాణదారులు అక్రమంగా ముందుకు వచ్చివారిని సోమవారం వరకు గడువు దేవస్థానం ఇచ్చిందని తెలిపారు. అదేవిధంగా అక్కడ ఉన్న ఎలక్ట్రికల్ స్తంభాలను కూడా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి స్తంభాన్ని కూడా తొలగించి వేరే చోట ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం సోమవారం నాడు రోడ్డు నిర్మాణం పనులు చేపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు సాధనమున్న, దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈ మురళీధర్ రెడ్డి, డిఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ కిషోర్ కుమార్, వర్క్ఇన్స్పెక్టర్ ప్రతాప్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో బిఎన్ కండ్రిగ నాయుకులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మాజీ ముఖ్యమంత్రి తెలుగు సినిమా నటుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ఏర్పడ్డప్పటి నుంచి ప్రతి ఏటా వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జన్మదినం నాడు మహానాడు కార్యక్రమాలను ఏదో ఒక నగరంలో నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తోంది.. ఈ సమావేశాల్లో రాబోయే సంవత్సర కాలంలో పార్టీ నిర్వహించాల్సిన కార్యాచరణ ప్రణాళికను తయారవుతుంది. మండలంలోని మారుమూల గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు శనివారం జరిగిన మహానాడులో మండలానికి చెందిన నాయకులు భాస్కర్ యాదవ్ ముని రాజా, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు తెలుగు దేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమాల్లో 'మహానాడు' ముఖ్యమైంది. ప్రతి సంవత్సరం మే 27 నుంచి 29 వరకు మహానాడును జరుపుతుంటారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తెలుగుదేశం కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరవుతుంటారు.

పేపర్ ప్లేట్స్ పరిశ్రమతో ఎక్కువ ఆదాయం

చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

విశాలాంధ్ర : యర్రవారిపాళ్యం: మండలంలో నెరబైలు పంచాయతీ చల్లకు ంట హరిజనవాడలో బొమ్మాజి జ్యోతిఏలక్ష్మి పర్యావరణానికి హాని కలిగించని పేపర్ ప్లేట్స్ పరిశ్రమ 2 సంవత్సరాలుగా నడుపుతున్నది..ఈ పరిశ్ర మలో 5మందికి ఉపాధి కల్పిస్తున్నది.ఈ పరిశ్రమ స్థాపించిందానికి 2 లక్షల రూపాయలు పెట్టుబడి ఐనది.సబ్సిడీ రుణాలకి పలు మార్లు అర్జీ పెట్టుకు న్నప్పటికి బ్యాంకు ఇవ్వలేదు..ప్రభుత్వం సబ్సిడీ ఋణం ఇస్తే ఇలాంటి పరిశ్రమ ఇంకొకటి స్థాపించి 10 మందికి ఉపాధి దొరుకుతుంది అని యజ మానురాలు జ్యోతి చెప్పింది ..ఈ ఫ్యాక్టరీ నుండి తయారు చేసిన పేపర్ ప్లేట్స్ భాకరాపేట,యర్ర వారి పాళ్లెం, చిన్న గొట్టిగళ్ళు,నెరబైలు తలకో నలో ఉండే దుకాణదారులకు సప్లై చేస్తుంటారు. చిన్న తరహా పరిశ్ర మలని ప్రభు త్వం ప్రోత్సహిస్తే ఇలాంటి పరిశ్రమలలో పదిమందికి ఉపాధి దొరుకు తుందని,తక్కువఖర్చుతో ఎక్కువఆదాయాన్ని పొందవచ్చునిజ్యోతి తెలియచేసారు.

నావిగేషన్ శాటిలైట్స్ ప్రయోగించాలి

4 ఐఆర్ఎన్ఎస్ఎస్ ఉపగ్రహాలను కాలం చెల్లనున్నాయి - చెంగాలమ్మను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సోమవారం శ్రీహరికోట నుండి జి ఎస్ ఎల్ వి-ఎఫ్12 రాకెట్ ప్రయోగం ద్వారా ప్రయోగించే ఎన్‌వి ఎస్-01 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో శనివారం పూజలు చేశారు,ముందుగా ఆయన ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి పరివార దేవతలను దర్శించుకున్నారు, అనంతరం అమ్మణ్ణిని దర్శించి పూజలు చేసి హారతులు అందుకున్నారు, అనంతరం ఇస్రో ఛైర్మన్ కు ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాల చంద్ర రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి ఆలయ మర్యాదలు అందజేశారు,ఈ సందర్భముగా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ జి ఎస్ ఎల్ వి -ఎఫ్ 12 ద్వారా ఎన్ వి ఎస్ -01 నావిగేషన్ శాటిలైట్ ప్రయోగానికి సన్నాహాలు సాఫీగా సాగుతున్నాయని ,ప్రస్తుతం అంతరిక్షం నుండి సేవలు అందిస్తున్న 8 ఐ ఆర్ ఎన్ ఎస్ ఎస్ ఉపగ్రహాలలో నాలుగు ఉపగ్రహాలను కాలం చెల్లిందని, వాటి స్థానం భర్తీ చేయడం కోసం ప్రతి ఆరు నెలలకు ఒక నావిగేషన్ ఉపగ్రహం ప్రయోగించనున్నట్లు ఆయన తెలిపారు, చంద్రయాన్ -3 ప్రయోగం జులై లో ఉంటుందని, ప్రయోగ సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేసారు,గగన్యాన్ ప్రయోగం పరీక్షలు ఇంకా పూర్తిస్థాయిలో జరగాల్సి ఉందని సమయం పడుతుందని తెలిపారు, జి ఎస్ ఎల్ వి -ఎఫ్12 రాకెట్ ప్రయో గం కౌంట్ డౌన్ రేపు ఉదయం 6 :30 గంటలకు మొదలవు తుందని తెలియజేసారు.ఛైర్మన్ వెంట షార్ గ్రూప్ మేనేజర్ గోపికృష్ణ ఉన్నారు, ఈ కార్యక్రమం లో ఆలయ పాలక మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి,కర్లపూడి సురేష్, నేతలు కళత్తూరు శేఖర్ రెడ్డి, కళత్తూరు రామ్మోహన్ రెడ్డి,కళత్తూరు జనార్దన్ రెడ్డి, బండి రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

రజకులపై అగ్రకులాలు దౌర్జన్యం

విశాలాంధ్ర : యర్రావారిపాళ్యం: ఎర్రావారి పాలెం మండలం ఎల్లమంద గ్రామపంచాయతీలోని గుట్ట కింద పల్లెలో కాపురం ఉండు రజకుల వ్యవసాయ భూముల వద్దకు ఉన్న దారిని దౌర్జనంగా అదే గ్రామ పంచాయతీకి చెందిన మర్రిమాకులపల్లి కాపురస్తులు వంగిమల్ల దేవమ్మ ,రామ్మోహన్ రెడ్డిలు ఆక్రమించుకుని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ విషయమై అనేక పర్యాయాలు సంబంధిత రెవెన్యూ అధికారులకు ,రాజకీయ నాయకుల కు పిర్యాదు చేసిన స్పందించకపోవడంతో నిత్యము పేదల కోసం, కష్టజీవుల కోసం పనిచేసే దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడైన ధనాసి వెంకటరమణ ,మండల కార్యదర్శి పాటూరు రెడ్డప్ప లకు వారి సమస్యను మొర పెట్టుకోగా మండల తాసిల్దారు వారిని సంప్రదించి రికార్డులన్నీ పరిశీలించి రజకుల పొలానికి రెండు దారులు ఉన్నాయని ఇవి ప్లాన్లో ఉండగా అభ్యంతరం చెప్పడానికి గాని ,ఆక్రమించుకోవడానికి ఎవరికీ హక్కు లేదని తాసిల్దారు వారు సర్వేరు ను పంపి సర్వే చేసి రెండు దారులకు రాళ్లు నాటించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ వారికి కూడా శాంతి భద్రతల సమస్య రాకుండా ఉత్తర్వులు జారీ చేయడమైనది . ఈరోజు అనగా 27 .5. 2023 జెసిబి పెట్టి రజకులు రోడ్డు వేసుకొను చుండగా పై తెలిపిన అగ్రకులాల వారు దేవమ్మ, రామ్మోహన్ రెడ్డిలు వచ్చి రజకులను కులము పేరుతో తిట్టి మహిళలు అని చూడకుండా నానా బూతులు మాట్లాడి మీకు దిక్కున చోట చెప్పుకోండి మా స్వాధీనంలో ఉన్న భూమిలో మీరు రోడ్డు వేయడానికి లేదు మీరు మా కాళ్లు వచ్చి పట్టుకున్న మీకు దారి ఇచ్చేది లేదు అని వారి అంగ బలంతో ఆర్థిక బలంతో పనిచేయనీకుండా తరిమేసారు వారి దౌర్జన్యానికి భయపడి రజకులు భయాందోళనతో పరుగులు తీశారు . ఈ విషయమై డప్పు కళాకారుల సంఘం నాయకులు సంబంధిత బాధితులు కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో పై వారలపై ఫిర్యాదు చేసి తాసిల్దారు వారికి చరవాణి ద్వారా సమాచారం తెలియజేయడమైనది. ప్రభుత్వ భూములు ప్లాన్ లో ఉన్నటువంటి దారులను దౌర్జనంగా ఆక్రమించుకోవడమే కాకుండా తాసిల్దారు వారు ఒక్కసారి దారిని కొలిచి స్కెచ్ ,సంబంధిత రికార్డును ఇచ్చి దారిని వదిలివేయాలని చెప్పినా కూడా రాజకీయ అండతో పై వారలు దౌర్జన్యం చేయడమే కాకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. వీరుపై కఠిన చర్యలు తీసుకోవాలని రజకులకు కేటాయించిన దారిలో వారు రోడ్డు నిర్మాణం చేసుకొనే విధంగా వ్యవసాయ భూముల వద్దకు వెళ్లి రావడానికి సరైన రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. అటు లేని పక్షంలో ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు .అదే సందర్భంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీనివాసులు ఓ ప్రకటనలో వెంటనే రజకుల దారి సమస్యలు పరిష్కరించిన పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ,ఎస్ టి ,బి సి సంఘాలను కలుపుకొని మండల, జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ క కార్యక్రమంలో కుల సంఘ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు వసతలు ఏర్పాటు చేయాలి:డ్వామా పీడీ

విశాలాంధ్ర- బాలాయపల్లి : ఉపాదిహామి పథకంలో పనులు చేస్తున్న కూలీలకు పనులు వద్ద వసతలు ఎర్పాటు చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ శ్రీనువాస ప్రసాద్ అన్నారు.శనివారం మండలంలోని సంగవరం గ్రామంలో జరుగుతున్న పర్కులేషన్ ట్యాంకు పనులు ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతు కూలీలకు పనులు వద్ద మజ్జిగ, మంచి నీళ్లు ఇవ్వాలన్నారు.అంతేకాకుండా నీడకోరకు పట్టలు తో టెంట్ నిర్మించుకోవాలన్నారు.ఇక కూలీలతో మాట్లాడుతూ 272 రూపాయలు కూలీ గిట్టుబాటు కావాలంటే ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేయలన్నారు.మండలంలో రోజుకు నాలుగు వేల మందీ కూలీలకు పనులు చూపాలన్నారు. అక్రమాలకు పాల్పడితే వేటు తప్పదు :కూలీలకి అందవలసిన వేతనాలు త్వరగా అందకుండా ఆలస్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అంతేకాకుండా ప్రతిరోజు పనులు వద్దకు వెళ్లి పనులను సిబ్బంది పరిశీలించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. కొలతలు తీయడంలో నిర్లక్ష్యం చేస్తే టెక్నికల్ అసిస్టెంట్ లపై ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామన్నారు అక్రమాలకు పాల్పడు తున్నట్లు తమ దృష్టికి వస్తే ఊరుకునేది లేదన్నా రు.అనంతరం కూలీలకు పనులు వద్ద మజ్జిగ పంపిణీ చేశారు.ఆయన వెంట ఏపీఓ మృత్యుంజయరావు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

29న జి.ఎస్.ఎల్.వి. ఎఫ్-12 రాకెట్ ప్రయోగం

- నేవిగేషన్ ఉపగ్రహ ప్రయోగంకు సిద్ధం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో బారి రాకెట్ ప్రయోగానికి రంగం సిద్ధం చేసింది సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఈ నెల 29 వ తేదీ ఉదయం 10 గంటల 42 నిమిషాలకు జి.ఎస్.ఎల్.వి. ఎఫ్-12 రాకెట్ ను ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది, ఈ రాకెట్ ద్వారా యన్.వి.ఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు, శ్రీహరికోట లోని రెండవ ప్రయోగ వేదిక నుండి ఈ ప్రయోగం జరుగుతుంది,2232 కిలోల బరువు ఉండే యన్.వి.ఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్నిభూధృవ కక్షలో ప్రవేశ పెట్టనున్నారు,ఈ ఉపగ్రహం ద్వారా బహుళ ప్రయోజనాలు సమకూరనున్నాయి, ప్రస్తుతం మొబైల్ ఫోన్ లలో వాడుతున్న జిపిఎస్ తరహాలో నేవిగేషన్ ఉపగ్రహం సేవలు అందిస్తుంది,దీంతో పాటుగా భూగోళ,సముద్ర మార్గాలలో దారి చూపడానికి వైమానిక ప్రయోజనాలకోసం ఉపయోగపడుతుంది,వ్యవసాయ రంగానికి,విమానాల సర్వీసులకు,అత్యవసర ప్రయోజనాలకు,సముద్రం లో మత్య సంపదను గుర్తించడానికి , వివిధ ప్రభుత్వ శాఖల ప్రయోజనాల కోసం ఈ ఉపగ్రహం ప్రధానముగా ఉపయోగపడుతుంది,51 .7 మీటర్లు ఎత్తు 420 టన్నులు బరువు కలిగిన జి.ఎస్.ఎల్.వి. ఎఫ్-12 రాకెట్ మొత్తం 3 స్టేజిలు ఉంటుంది, రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం 18 నిమిషాల నుండి 19 నిమిషాల మధ్య సమయం లో యన్.వి.ఎస్-01 ఉపగ్రహాన్ని నిర్దిష్ట కక్షకు చేర్చడం జరుగుతుంది,ఈ ఉపగ్రహం 12 సంవత్సరాల పాటు సేవలు అందించే విదంగా ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించి ఉన్నారు,గతం లో ప్రయోగించి ఉన్న నేవిగేషన్ ఉపగ్రహాలకన్నా అత్యంత అధునాతన సాంకేతిక పరికరాలను ఈ ఉపగ్రహం లో పొందుపరచడం జరిగింది.

మహానాడులో చిట్టమూరు టిడిపి నాయకుల హల్ చల్

విశాలాంధ్ర- చిట్టమూరు : గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు చిట్టమూరు మండల టిడిపి అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు మండలం నుండి రాజమండ్రిలో జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు మరియు తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి భారీగా చిట్టమూరు మండలం నుండి తరలి వెళ్లారు. శనివారం రాజమండ్రిలో గణపర్తి కిషోర్ నాయుడు మండల టిడిపి నాయకులను వెంటబెట్టుకొని రాజమండ్రిలో మహానాడు సభ ప్రాంగణంలో పలువురు టిడిపి మాజీ మంత్రులను, సీనియర్ నాయకులను కలిసి వారితో ఫోటోలు దిగారు. అనంతరం సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను చూసి ఆనంద వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, కోశాధికారి బసవనూరు వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ కార్యదర్శి దొడ్డగ వెంకటరమణయ్య, ఎస్సీ సెల్ కార్యదర్శి బందిలి అంకయ్య, పలువురు మండల టిడిపి నాయకులు ఉన్నారు.

డాక్టర్ గుణశేఖర్ కు ఏషియన్ ఐకాన్ వారు చేతుల మీదుగా అవార్డు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవరం మండలం బ్రాహ్మణ తాంగేల్ గ్రామంలో రైతు కుటుంబంలో పుట్టిన డా.గుణశేఖర్ చదువు మీద ఉన్న శ్రద్ధతో మరియు నిబద్ధతో పై చదువులు చదవడం. సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని కోరికతో రసాయన శాస్త్రంలో పరిశోధనలు చేసి అనేక జాతీయ అంతర్జాతీయ సెమినార్స్, కాన్ఫరెన్సులో ప్రసంగించి ఉన్నారు గతంలో అనేక అవార్డులు పొందడం జరిగింది. బెంగళూరులో జరిగిన నేషనల్ యూనిటీ కాన్ఫరెన్స్ 2023లో గ్లోబల్ ఎకనామిక్ ప్రోగ్రెస్ అండ్ రీసెర్చ్ అసోసియేషన్ వారు జాతీయస్థాయిలో పరిశోధనలు చేసి విశేష ప్రతిభ కనబరిచే వారికి రెండేళ్లకు ఒకసారి ఏషియన్ ఐకాన్ గోల్డ్ మెడల్ అవార్డు ను ప్రధానం చేయడం జరిగింది. గోల్డ్ మెడల్ అవార్డు, షీల్డ్ మరియు సర్టిఫికెట్ తో సత్కరించడం జరిగింది. డాక్టర్ గుణశేఖర్ మధుమేహం వ్యాధి ని తగ్గించే విధంగా ప్లాంట్ ఎక్స్ట్రాక్షన్ ఉపయోగించి మంచి ఫలితాన్ని కనుకున్నారు (యాంటీ డయాబెటిక్) మీద అనేక పద్ధతులను తన ప్రయోగం కొనసాగిస్తున్నారు. వీటి పైన ఇప్పటికే తన పరిశోధన పత్రాలను సమర్పించి ప్రచురించి ఉన్నారు. రక్తంలో గ్లూకోస్ లెవెల్ ఏ రకంగా మార్పులు చెందుతాయి అనేదానిమీద కొత్త కొత్త పద్ధతుల్లో ప్రయోగం చేయడం జరిగింది. తన ప్రయోగంలో ప్లాంట్ యొక్క ఎక్స్ట్రాక్ట్ ను తీసుకొని వాటిని ఇన్-విట్రో మరియు ఇన్- వివో పద్ధతుల్లో అల్లక్సన్ ఇందూస్డ్ డయాబెటిక్ ఎలుకల మీద ప్రయోగాలు చేసి మంచి ఫలితాన్ని కనుగొనడం జరిగింది భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరిచేటువంటి వారిని గుర్తించి రీసెర్చ్ మెడిసిన్, కళలు సామాజిక సేవ, ఇంకా అనేక రంగాల్లో తమ వంతుగా సేవ చేస్తూ ఉండే వారిని గుర్తించి అవార్డు ప్రధాన చేయడం జరిగింది ఎడ్యుకేషన్, రీసెర్చ్ విభాగం లో డా గుణశేఖర్ కు అవార్డు రావడం జరిగింది రాబోయే రోజుల్లో తన ప్రయోగంలో ఇంకా కొనసాగిస్తానని వివరించడం జరిగింది ఈ ప్రయోగాలను క్లినికల్ ట్రైల్స్ చేస్తే ఇంకా మంచి ఫలితాలు రాబోయే రోజుల్లో వస్తాయని ఆశాభావం వ్యక్తపరిచారు నాకు ఈ అవార్డు రావడం నా మీద బాధ్యత ఇంకా పెరిగిందని వివరించడం జరిగింది ఈ సంవత్సర ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని వివరించారు. గతంలో యాంటి-క్యాన్సర్, యాంటి-ఇన్ఫ్లమేటరీ మరియు యాంటి-అల్సర్ మీద ప్రయోగాలు చేశారు. అనేకమంది శ్రేయోభిలాషులు, సహచర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియపరిచారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



మంత్రిని కలిసిన తిరుపతి జిల్లా రాష్ట్రా సివిల్స్ టాపర్ పవన్ దత్త

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతిలోని విద్యుత్ మరియు గనుల శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసం వద్ద శనివారం ఆంధ్రప్రదేశ్ సివిల్స్ టాపర్ అయినటువంటి పవన్ దత్త కు స్వీట్స్ తినిపించి అభినందనలు తెలిపారు. తిరుపతి జిల్లా రాష్ట్రానికి టాపర్ గా నిలిచిన పవన్ దత్త ప్రతిభని ప్రశంసించారు. యువకులందరూ ఈనని ఆదర్శంగా తీసుకొని వారి వారి రంగాలలో ప్రతివారిని ప్రదర్శించాలని అన్నారు. ఇలాగే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్ , కే.రాధాకృష్ణ వర్మ ,మల్లారపు మధు, డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

దాసుకుప్పంలో అక్రమంగా నిర్మించిన పలు దుకాణాలు కూల్చివేత

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం సరిహద్దున కాలవ పోరంబోకు స్థలంలో అక్రమంగా నిర్మించిన పలు దుకాణాలను స్థానిక రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. శని వారం సత్యవేడు తహసిల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో వీఆర్వో శేఖర్,వీఆర్ఏ తదితర బృందం దాసుకుప్పం గ్రామానికి చేరుకుని ప్రోక్లైన్ ద్వారా కాలవ పోరంబోకు స్థలంలో ఆక్రమంగా నిర్మితమై నడుస్తున్న పలు దుకాణాలను కూల్చి వేయడం జరిగింది. కాలవ పోరంబోకు స్థలంలో సర్వే నెంబరు 8/5 ఏ,9లో మూడు దశాబ్దాల క్రితమే పలు దుకాణాలు వెలిసింది.దాసుకుప్పం గ్రామానికి చెందిన ప్రముఖ టిడిపి నాయకుడు,మాజీజడ్పిటిసి,జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ సుందరరామిరెడ్డి కాలవ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకోవడంతో పాటు అందులో పాగా వేసి పలు దుకాణాలను నిర్మించి తన గుప్పెట్లో పెట్టుకున్నారు.ఈ దుకాణాలను చికెన్ సెంటర్,టిఫిన్ సెంటర్,సిమెంటు షాపులకు అద్దెకిచ్చి వేలాది రూపాయలను ప్రతినెల దండుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో దాసుకుప్పం గ్రామానికి చెందిన జనార్ధన్ కుమారుడు శరవణకుమార్ కాలవ పోరంబోకు ఆక్రమణలపై హైకోర్టుకు వెళ్లారు.దీనిపై గత నెల కాలవపోరంబోకు స్థలంలో నిర్మితమైన అక్రమ కట్టడాలను తొలగించాలని కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీదేవి ఆక్రమణలను తొలగించడానికి చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగానే శనివారం సాయంత్రం రెవెన్యూ సిబ్బంది దాసుకుప్పం గ్రామానికి చేరుకున్నారు.ఎస్సై పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బలగాల మధ్య రెవెన్యూ అధికారులు కాలవ పోరంబోకు స్థలంలో నిర్మితమైన దాదాపు పది దుకాణాలను ప్రోక్లైన్ వాహనం ద్వారా కూల్చి వేశారు.అయితే కూల్చివేతను ఆపాలంటూ కాలవ పోరంబోకు స్థలాన్ని తన గుప్పెట్లో పెట్టుకున్న టిడిపి నాయకుడు సుందరామరెడ్డి అడ్డుకున్న ఫలితం లేకపోయింది.కోర్టు ఆదేశాల మేరకు దాదాపు పది సెంట్లు కబ్జాకు గురై అక్రమంగా నిర్మితమైన దుకాణాలను తొలగించడం జరిగిందని తహసిల్దార్ శ్రీదేవి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అనుచరులతో మహానాడులో భాగస్వామ్యమైన బొజ్జల సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాజమహేంద్రవరం వేదికగా రెండురోజులపాటు జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు తన అనుచర వర్గంతో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి భాగస్వామ్యమయ్యారు. తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి వేదికగా తెలుగుదేశం పార్టీ పండుగలా జరుపుకునే 'మహానాడు' కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. తొలి రోజు ప్రతినిధుల సభ జరుగగా ఈ సభలో బొజ్జల సుధీర్‌రెడ్డితోపాటు శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రకాష్ నాయుడు, గాలి మురళి నాయుడు, డాక్టర్ యం.ఉమేష్ రావు, వజ్రం కిషోర్, షేక్ జిలానీ, మునిరాజా యాదవ్, ఆర్ముగం, భాస్కర్ ముదిరాజ్, మణి, సునీల్, రమేష్, భాస్కర్ గౌడ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో అలరించిన గజేంద్రమోక్ష కథా ప్రవచనం

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీలోని ఆధ్యాత్మిక, సాహిత్య వేదికశ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంవద్ద పండిత కవి ఒంటి రవి గారిగజేంద్రమోక్షం కథా ప్రవచన కార్యక్రమంశనివారం నిర్వహించారు. భాగవతంలోని ఓ అద్భుత ఘట్టం గజేంద్ర మోక్షం. ఇందులో మదించిన, అహంకరించిన ఏనుగు,చివరకు సర్వం కోల్పోయి శ్రీహరి శరణు కోరి శరణాగతిని పొంది ఎలా శ్రీహరి భక్తుడుగా మారిందో శ్రోతలకు వినసొంపుగాఒంటి రవి వివరించారు. బాధల్లో వున్నవారుభక్తిశ్రద్ధలతో భగవంతుని స్మరిస్తే తప్పక ఫలితం దక్కుతుందన్నది దీని సారాంశంగా ఆయన తన ప్రవచనంలో తెలిపారు.కథా ప్రవచనం ప్రారంభానికి ముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆపైమల్లవారిపాలెంవెస్ట్ గ్రామానికి చెందిన మహిళా భక్తులబృందం శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం ఆలపించారు. ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిన ఆ ప్రదేశం సామూహిక భగవన్నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చురుగ్గా పాల్గొనడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.శ్రీసిటీ ప్రతినిధులు మధు రెడ్డి,పి.బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించగ,శ్రీసిటీ ఉద్యోగులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.భక్తులందరికీ తీర్థ,అన్నప్రసాదాలు అందజేశారు.

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాడు నేడు పేస్ -2 పనుల పురోగతిపై సందర్శన సర్వ వేగంగా పనులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : తిరుపతి జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిని జయలక్ష్మి వడమాల పేట మండలం పుత్తూరు మండలం నారాయణ వనం మండ లాలలో సార్వ వేగంగా జరుగుతున్న అంగన్వాడి కేంద్రాలకు నాడు నేడు కార్యక్రమం కింద కొత్తగా మంజూరు అయిన భవనముల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో సందర్శించి సమీ క్షించడం జరిగినది భవన నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలని వర్షాకాలం రాకముందే నాడు నేడు పనులను పూర్తి చేసుకోవాలని సూచించడం జరిగినది అంగన్వాడీ కేంద్రాలను సంద ర్శించి గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకునే విధంగా ప్రోత్సహించాలని వారిలో రక్తహీనత లేకుండా చూడాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించడం జరిగినది అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూలు పూర్తి చేసుకున్న ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలు ఒకటవ తరగతిలో చేర్చే సమయంలో పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ సేవల గురించి తెలియజేసి అంగన్వాడీ సేవలను విస్తృత పరచాలని సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో పుత్తూరు ప్రాజెక్ట్ సిడిపిఓ కసిరెడ్డి పద్మజ సూపర్వైజర్లు వార్డు కౌన్సిలర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహిళా సంరక్షణ కార్యదర్శి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ పైన అవగాహన కల్పిస్తున్న డిపిఎం మునిరత్నం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని పలుచోట్ల ప్రకృతి వ్యవసాయ పైన మధ్యప్రదేశ్ రాష్ట్ర అధికారులకు వారు కమ్యూనిటీ బృందం సిబ్బందిలకు వచ్చిన మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి గత మూడు రోజులుగా రూరల్ ప్రాంతంలో పుత్తూరు మండలంలోని ఎస్‌బిఆర్‌పురం గ్రామానికి చెందిన శైలజ ప్రకృతి వ్యవసాయ 18 రకాల కూరగాయలు పంటలను పైన ఏ గ్రేట్ మోడల్ పిఎండిఎస్ నవధాన్యాలు సాగును పరిశీలించారు అలాగే నారాయణవనం అరణ్య కండ్రిగ రైతు ప్రమీల 2.50 ఎకరాల నందు ప్రకృతి వ్యవసాయ నవ ధాన్యాలు మధ్యప్రదేశ్ రైతు బృందం గత మూడు రోజులుగా చక్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న రైతు పండిస్తున్న పంటలపై ప్రతిదీ పరిశీలించి అన్ని విధాలుగా నేర్చుకోవడం జరిగింది ఇలాగనే మా రాష్ట్రంలో మధ్యప్రదేశ్లోని మా ప్రజలకు మా రైతులకు అన్ని నేర్పుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ కమిటీ ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు నిలమ్మ కల్పన సురేష్ మణిగండ మునస్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.